క్లుప్తంగా

సమాజ్‌వాది పార్టీ మండల అధ్యక్షుడిగా అంజయ్య



నియామక పత్రం అందుకుంటున్న అంజయ్య తదితరులు

కందుకూరు: సమాజ్‌వాది పార్టీ కందుకూరు మండల అధ్యక్షుడిగా ఊట్లపల్లికి చెందిన తేరటి అంజయ్య నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటికెల శ్రీహరి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరూ పని చేయాలని సూచించారు. అంజయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు శ్రీహరికి ధన్యవాదాలు తెలిపారు.

సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధి రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో సోమవారం వార్షికోత్సవ పూజలు ప్రారంభించారు. మొదటి రోజు ఆలయంలో గణపతి పూజ, స్వస్తివాహచనం, అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో యజ్ఞయాగాలను నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కాసానికి శుభాకాంక్షలు



కాసానికి శుభాకాంక్షలు తెలుపుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

కందుకూరు: అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పుట్టిన రోజు సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మహాసభ ఆర్గనైజేషన్ రాష్ట్ర సెక్రటరి చంద్రయ్య ముదిరాజ్, కాసాని యువసేన రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆ సంఘం నేతలు కాసానిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లింగం సురేష్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, రాఘవేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



త్రివేణికి నియామకపత్రం అందజేస్తున్న సిద్ధు

హుడాకాంప్లెక్స్: బీజేపీ మహిళా మోర్చా సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షురాలిగా త్రివేణి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం డివిజన్ అధ్యక్షుడు సిద్ధు ముదిరాజ్ త్రివేణికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తప్పనిసరి

మాడ్గుల: వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యుడు మోహన్ సూచించారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడారు. కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వలన మలేరియా, డెంగీ, డయేరియా, కామెర్ల వంటి ప్రాణంతక వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. డయేరియా సోకిన వారికి వాంతులు, విరేచనాలు అవుతాయని చెప్పారు. వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతతో పాటు.. వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు.

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

ఆమనగల్లు: బీసీ కుల గణన గురించి చర్చించనున్నామని బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో రౌండ్ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమీక్షలో కుల గణనతో పాటు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ పెంపుపై చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. సమావేశానికి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సింహాద్రి, నాగుల వేణు రానున్నట్లు యాదవ్ తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గ పరిధి బీసీ నాయకులు, కులసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావాలని కోరారు.

ఆత్మీయతకు ప్రతీక రక్షాబంధన్

సోదరసోదరీమణుల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం సోదరులు.. అమ్మనాన్నలా అండగా ఉంటామంటూ తోబుట్టువులకు తోచిన కానుకలు సమర్పించి పాదాభివందనం చేశారు. కొందరు పర్యావరణ ప్రేమికులు.. వృక్షాలకు రాఖీ కట్టి, మానవాళికి రక్ష కల్పించాలంటూ వేడుకున్నారు. -సాక్షి, నెట్‌వర్క్



కందుకూరు: జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జంగారెడ్డికి రాఖీ కట్టిన సోదరీమణులు



తుక్కుగూడ: రావిర్యాలలో సోదరులకు రాఖీ కడుతున్న సోదరి



కందుకూరు: దెబ్బడగూడలో జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ జంగారెడ్డి సోదరులకు రాఖీ కడుతున్న సోదరి



రాఘవేంద్ర కాలనీలో తమ్ముడికి రాఖీ కట్టి మిఠాయి తినిపిస్తున్న అక్క



మీర్‌పేట: మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డికి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీస్ ట్రస్ట్ నిర్వాహకురాలు సవిత



మీర్‌పేట: మీర్‌పేట నందిహిల్స్‌లో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి

ఘనంగా గాయత్రియజ్ఞం



నూలుపూర్ణిమ గాయత్రియజ్ఞంలో పద్మశాలి సంఘం నాయకులు

ఆమనగల్లు: భక్త మార్కండేయస్వామి దేవాలయంలో సోమవారం నూలుపూర్ణిమ గాయత్రియజ్ఞం ఘనంగా నిర్వహించారు. పూజారులు నాగభూషణ స్వామి, శరత్‌చంద్రల ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చనలు, సుప్రభాతం, ధ్వజారోహనం, జ్యోతి ప్రజ్వలన, గణపతి పూజ చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో నూలు పూర్ణిమ గాయత్రియజ్ఞం నిర్వహించారు. సామూహికంగా గాయత్రి ధారణ చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుసుమ మాధురి, ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, చేనేత సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీను, పద్మశాలీసంఘం నాయకులు అప్పం శ్రీను, సత్యరాములు, శివలింగం, శ్రీను, ఈశ్వరయ్య, మామిడిశెట్టి రవి, శ్రీను, సురేశ్, రవి, శ్రీధర్, నిరంజన్, ప్రవీణ్, మధుసూదన్, నిరంజన్, సోమశంకర్, రఘు, ప్రసాద్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఘటం ఊరేగింపు



అమ్మవారి ఘటాన్ని ఊరేగిస్తున్న భక్తులు

తుక్కుగూడ: సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం సదర్భంగా సోమవారం రావిర్యాలలో అమ్మవారి ఘటాన్ని ఊరేగించారు. అంతకు ముందు భక్తుడు పాండురంగారెడ్డి ఇంట్లో ఘటానికి ప్రత్యేక అలంకరణ చేసి, పూజలు చేశారు. అనంతరం పోతురాజులు విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల ఘటాన్ని నడుమ ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, పాండురంగారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు మంత్రుల రాక

రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించే అమ్మ వారి కల్యాణం, ఘటం ఊరేగింపు కార్యక్రమాలకు డీప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు హాజరుకానున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్‌ఆర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

ఆమనగల్లు: ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ ఆమనగల్లు అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. మండల పరిధి ఆకుతోటపల్లి గ్రామంలో రజకసంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వరస్వామి దేవాలయంలో మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం రావిరాల పరమేశ్వరశాస్త్రి ఆధ్వర్యంలో శీతలాదేవి సహిత మడేలేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ కడ్తాల మండల అధ్యక్షుడు బాలరాజు, రజక సంఘం అధ్యక్షుడు రామచంద్రయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్, నాయకులు వేణు, యాదయ్య, వెంకటయ్య, రాములు, శ్రీను, శేఖర్, చెన్నయ్య, రవి, కిష్టయ్య, రామచంద్రయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



పూజ కార్యక్రమంలో నాయకులు

పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి



గౌడ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించిన సంఘం నాయకులు

కడ్తాల్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని గౌడ కార్మిక సంఘం చరికొండ అధ్యక్షుడు రాములుగౌడ్ అన్నారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో తొలుత పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గీత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆర్థికంగా చేయూతనివ్వాలని కోరారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శులు యాదయ్యగౌడ్, కృష్ణయ్యగౌడ్, కార్యదర్శులు అంజయ్యగౌడ్, యాదయ్యగౌడ్, కోశాధికారి పెద్ద చంద్రయ్యగౌడ్, కార్యవర్గ సభ్యులు నర్సింహగౌడ్, రాములుగౌడ్, వెంకటయ్యగౌడ్, సత్తయ్యగౌడ్, కార్మిక సంఘం యువజన విభాగం అధ్యక్షుడు ముచ్చంగౌడ్, నాయకులు జంగయ్యగౌడ్, ముత్యాలుగౌడ్, పెదయ్య, బాలయ్యగౌడ్, లక్ష్మయ్యగౌడ్, సత్తయ్యగౌడ్, జయహరి, భూపాల్, చెన్నయ్య, యాదయ్యగౌడ్, శ్రీను, వెంకటయ్య, పెద్దకృష్ణయ్య తదితరులు ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం



ఎమ్మెల్యే నారాయణరెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న నాయకులు

ఆమనగల్లు: కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ముదిరాజ్‌సంఘం, ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆమనగల్లు పట్టణంలోని కట్ట మైసమ్మ దేవాలయాన్ని ఇటీవల పునర్నిర్మించారు. ఇందులో భాగంగా ఈ నెల 21 నుంచి 23 వరకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ముదిరాజ్ సంఘం నాయకులు ఎర్రవోలు మహేశ్, రాజు, చిన్న వెంకటయ్య పాల్గొన్నారు.

దంచి కొట్టిన వాన

ఇబ్రహీంపట్నం: పట్నంలో సోమవారం మధ్యాహ్నం అరగంట పాటు వర్షం దంచి కొట్టింది. ప్రస్తుత సీజన్‌లో ఇప్పటి వరకు ఈ స్థాయిలో ఒకటి రెండు సార్లు తప్పితే.. చెప్పుకోదగిన భారీ వర్షాలు కురవలేదు. దీంతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరలేదు. ఫలితంగా భూగర్భ జలాలు పెరగలేదు. పైగా వానాకాలంలో ఎండకాలాన్ని తలపించేలా ఉక్కపోత తీవ్రమయింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కురిసిన వర్షంతో ప్రాంత ప్రజలకు ఉక్కపోత నుంచి ఉపశమనం, రైతులకు కాస్త ఊరట లభించినట్లయింది.